క్లుప్తంగా

కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ బదిలీ

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీఉల్లాను జీహెచ్‌ఎంసీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 18న కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న షఫీఉల్లా పది రోజుల్లోనే గ్రేటర్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. కేఎంసీకి అసిస్టెంట్ కమిషనర్‌గా ఇంకా ఎవరినీ నియమించలేదు. రెండు రోజుల్లో కేఎంసీ నూతన అసిస్టెంట్ కమిషనర్ కేటాయింపు ఉంటుందని చర్చ జరుగుతోంది.

రేపు సామాజిక తనిఖీ ప్రజావేదిక

కామేపల్లి: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ సామాజిక తనిఖీ ప్రజావేదిక సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈజీఎస్‌లో జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన తుది నివేదిక సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ

కూసుమంచి: జీవనజ్యోతి మండల సమాఖ్య, ఐకేపీ ఆధ్వర్యంలో శనివారం ధాన్యం కొనుగోళ్లపై కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి, ఏపీడీ నూరుద్దీన్, కూసుమంచి ఏడీఏ సరిత పలు సూచనలు చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లను చేపట్టాలని, ధాన్యం సేకరణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ,, ఏపీఎం సత్యవర్ధన్‌రాజు, ఏఈఓలు, సీసీలు పాల్గొన్నారు.

బీసీల కులగణనను స్వాగతిస్తున్నాం..

ఖమ్మంవన్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుంచి బీసీ కులగణన చేపట్టాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని కాంగ్రెస్‌ఓబీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే, కేంద్రం కూడా దేశ వ్యాప్తంగా కులగణన కూడా చేపట్టాలని కోరారు. కాగా, రాష్ట్రంలో ఇంటింటా చేపట్టనున్న సర్వే ద్వారా బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

నేలకొండపల్లి: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి శనివారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. వివిధ కేసులకు సంబంధించిన పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కూసుమంచి సీఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ పాల్గొన్నారు.

అనుమతితో బాణాసంచా అమ్మాలి

తిరుమలాయపాలెం: దీపావళి పండుగ సందర్భంగా అనుమతి లేకుండా వ్యాపారస్తులు బాణాసంచా అమ్మినా, స్టాళ్ల ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎస్సై కూచిపూడి జగదీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతితోనే బాణాసంచా అమ్మాలని పేర్కొన్నారు.

స్థల పరిశీలన

కామేపల్లి: మండలంలోని పొన్నేకల్ స్టేజీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పెట్రోల్‌బంక్ స్థలాన్ని ఖమ్మం ఆర్డీఓ గణేష్ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం నగర పాలక సంస్థలో అవినీతికి పాల్పడిన అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు, కార్య నిర్వాహక అధ్యక్షుడు రావి శివరామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.

వార్డ్ ఆఫీసర్ల నిరసన

ఖమ్మంమయూరిసెంటర్: వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త వార్డ్ ఆఫీసర్‌పై దాడి చేయడం సరికాదని, దీనిని కేఎంసీ వార్డ్ ఆఫీసర్లు, ఉద్యోగులు ఖండిస్తున్నట్లు ఆఫీసర్లు అన్నారు. ఈ మేరకు శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో కేఎంసీ కార్యాలయంలో నిరసన తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	దేవర: పార్ట్–1
వినోద	వెనమ్
సాయిరాం	విశ్వం
ఆదిత్య	రాధేకృష్ణ
శ్రీనివాస	లగ్గం,
	వేట్టయన్: దహంటర్

- ఖమ్మంవ్యవసాయం

నాలుగు గోడల మధ్య ఉన్న పాఠశాలలో పాఠ్యాంశాల్లో ఉన్న అంశాలనే బోధిస్తే కొందరికి సక్రమంగా ఎక్కదు. అదే పాఠాన్ని క్షేత్రస్థాయిలో ప్రదర్శన రూపంలో చెబితే విద్యార్థులకు జీవితాంతం గుర్తుండిపోతుంది. ఇలా విద్యార్థులకు విషయ అవగాహన పూర్తి స్థాయిలో ఉండాలనే సదుద్దేశంతో ఓ ఉపాధ్యాయురాలు తన వ్యవసాయ భూమిలో ఆర్గానిక్ సాగు చేయిస్తోంది. పలు పాఠశాలల విద్యార్థులకు క్షేత్రస్థాయిలో విజ్ఞానం అందించేందుకు వివిధ రకాలు మొక్కలు, పండ్ల మొక్కలు, పూల మొక్కలు తదితర మొక్కలను పెంచుతూ విద్యార్థుల్లో విద్యాకుసుమాలను నాటుతోంది. – ఖమ్మంఅర్బన్

మొక్కలను పరిశీలిస్తున్న మాధవి



పంటపొలమే విజ్ఞానకేంద్రం



వ్యవసాయ క్షేత్రంలో వేసిన బంతి తోట

సేంద్రియ సాగులో టీచర్ మాధవి

- ఇంటి వద్ద మిద్దె తోట కూడా..
- తరచుగా విద్యార్థులకు క్షేత్రస్థాయి పరిశీలన

సండే స్పెషల్



కుండీల్లో పెరుగుతున్న మొక్కలు

తండ్రి పొలంలోనే..

ఖమ్మం కవిరాజ్‌నగర్‌లో నివాసం ఉంటూ బయాలజీ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న కుతుంబాక మాధవి కొత్త కలెక్టరేట్ సమీపంలో రఘునాథపాలెం మండలం వీవీపాలెంలో ఉన్న తన తండ్రి వ్యవసాయ భూమిని వేదికగా చేసుకుంది. ఇక్కడ వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పూలు తదితర మొక్కల పెంపకాన్ని చేపట్టారు. ఒక వైపు ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూనే తన తండ్రి, మామను ఆదర్శంగా తీసుకొని వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు.. సాధారణ విధానంలో కాకుండా ఆర్గానిక్ సాగు చేస్తున్న ఆమె విద్యార్థులకు విజ్ఞానం కలిగించేలా ప్రదర్శన క్షేత్రం రూపొందించారు.

మొక్కల టీచర్..

ఎలాంటి మందులు పిచికారీ చేయకుండా, ఎరువులు వినియోగించకుండా, సహజసిద్ధంగా పశువుల, పచ్చిరొట్ట ఎరువులు, పచ్చిరొట్ట కషాయంతో మందు పిచికారీ చేస్తూ ఆరోగ్యకరమైన పంటలను, పూలను, పండ్లను పండించవచ్చని విద్యార్థులకు ఈ తోట ద్వారా తెలియజేస్తున్నారు. సుమారుగా ఐదెకరాల తమ వ్యవసాయ భూమిలో టమాట, వంకాయ, మామిడి, మొక్కజొన్న, జొన్న, సజ్జ, అరటి, రేగి తదితర రకాల పండ్లు, కూరగాయలతో పాటు, వివిధ రకాల ఆకుకూరలు, పూల, నీడనిచ్చే మొక్కలు పెంచుతూ మొక్కల టీచర్‌గా మారిపోయారు. అంతేకాక ప్రతీ మొక్క వద్ద పేరు, వివరాలతో కూడిన బోర్డ్ ఏర్పాటుచేయడంతో విద్యార్థులకు సులవుగా అర్థమవుతోంది.

ఇంటి వద్ద మిద్దె తోట..

మాధవి తన ఇంటి వద్ద కూడా మిద్దె తోట సాగు చేస్తున్నారు. గతంలో ఉపాధ్యాయురాలు మాధవి సాగు తీరును ఖమ్మం నగర కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ మల్లేశ్వరి, టెర్రస్ గార్డెన్స్ రేణుక, కవిరాజ్‌నగర్‌లోని సాయిబాబా మందిరంలో ఏర్పాటు చేసిన సేంద్రీయ వ్యవసాయదారుల ఆత్మీయ సమ్మేళనంలో వ్యవసాయ అధికారులు మిద్దెతోట నిపుణులు రఘోత్తమరెడ్డి, హార్టికల్చర్ అధికారి అనసూయ తదితరులు పరిశీలించి ఉపాధ్యాయురాలు మాధవి లక్ష్యాన్ని అభినందించారు.

ఆర్గానిక్ సాగు వైపు దృష్టి మళ్లించాలనే..

పుట్టినిల్లు, మెట్టినిల్లు వ్యవసాయ కుటుంబాలే కావడంతో వ్యవసాయంపై ఇష్టం. వృతిరీత్యా ఉపాధ్యాయురాలిని. విద్యార్థులకు బోధనతో పాటు క్షేత్రస్థాయిలో వివరించడం ద్వారా పాఠాలు అర్థమవుతాయనేని నా భావన. అందుకే మా భూమిలో ఆర్గానిక్ సాగు చేపట్టా. ఇక్కడ 500రకాలపైగా మొక్కలు నాటి ఆరుగురితో పని చేయిస్తున్నారు. లాభాపేక్ష కాకుండా విద్యార్థులకు విజ్ఞానం కల్పించాలనే మొక్కలు పెంచుతున్నాం. కుటుంబసభ్యులు, సహచర ఉపాధ్యాయులు, మిత్రులు, బంధువుల సహకారంతో ముందుకు సాగుతున్నా.

– కుతుంబాక మాధవి, బయాలజీ ఉపాధ్యాయురాలు

రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి



మాట్లాడుతున్న గోవిందరావు

ఖమ్మం మామిళ్లగూడెం: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీ తక్షణం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆగష్టు 15 నాటికి పూర్తి చేస్తామన్న రుణమాఫీ ఇప్పటి వరకు సగం కూడా పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. సమస్యలపై ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, యడ్లపల్లి శంకరయ్య, కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

కూసుమంచి: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు బాధితుడికి శనివారం అప్పగించారు. మండలంలోని గన్యాతండా గ్రామానికి చెందిన గుగులోత్ శ్రీహరి తన ఫోన్‌ను ఇటీవల పోగొట్టుకోగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను గుర్తించి బాధితుడికి టెక్ టీం ఆపరేటర్ తేజావత్ రమేష్ అందజేశారు.

సీవీపీ మినహాయింపు నిలిపివేయాలి

ఖమ్మం సహకారనగర్: కమ్యూటేషన్ వ్యాల్యూ పెన్షన్(సీవీపీ) మినహాయింపును రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛన్‌దారుల సంఘం జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ నర్సింహంకు శనివారం విన్నవించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడారు. ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు ఉన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

ఖమ్మంఅర్బన్: ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేలా తీర్చిదిద్దాలని పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లింగం సతీష్, మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, బి.రవికిరణ్ అన్నారు. శనివారం మండలంలో నూతనంగా చేరిన ఉపాధ్యాయులకు సేవా గ్రంథంలు అందించి వారికి కావాల్సిన వివిధ రకాల పత్రాలు అందజేశారు. మండల గౌరవ అధ్యక్షుడు మరీదు రాములు, హెచ్‌ఎం ప్రేమలత, అజిత, బి.రమేష్, దర్గయ్య, సునీత, అచ్యుతరావు, మురళి, ధనలక్ష్మి, నవీన్‌కుమార్, అంజలీదేవి, శారద, స్రవంతి, సత్యనారాయణ, రాంబాబు, ఝాన్సీ రాణి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంఘం యూనియన్ వార్షికోత్సవం




మాట్లాడుతున్న మోహన్ రెడ్డి

ఖమ్మంవ్యవసాయం: రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 యూనియన్ వార్షికోత్సవ వేడుకలు శనివారం నగరంలోని జిల్లా యూనియన్ కార్యాలయంలోని జీఎంఆర్ భవన్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్మిక నాయకులు గాదె మోహన్ రెడ్డి యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. మందడపు శ్రీనివాసరావు, ఉయ్యాల సత్యం, సంఘం జిల్లా అధ్యక్షుడు మందడపు సత్యనారాయణ రెడ్డి, రవికుమార్, సత్యనారాయణ, నాగేంద్రకుమార్, వల్లాల యుగంధర్, దావూద్, రామారావు, రాజశేఖర్, విప్పా వేణుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

స్వశక్తితో ఆర్థిక స్వావలంభన

నేలకొండపల్లి: యువత స్వశక్తితో ఆర్థిక స్వావలంభన సాధించాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. మండలంలోని సింగారెడ్డిపాలెం వద్ద యువత నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ గుడిపాటి ముక్కంటి, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొర్లకుంట్ల నాగేశ్వరరావు, సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి, ఏటుకూరి రామారావు, కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ



పత్రికలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని సుగ్గలవారి తోట ఎస్పీ ఆఫీస్ రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణాంబ సమేత శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించే కార్తీక మాస మహోత్సవాల ఆహ్వాన పత్రికను శనివారం ఆలయ నిర్వాహకులు ఆవిష్కరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గుళ్లపల్లి శేషగిరిరావు, ధర్మకర్త సుగ్గుల పూర్ణచంద్రరావు, భక్త మండలి అధ్యక్షులు చారుగుండ్ల వెంకటేశ్వరరావు, అర్చకులు పార్వతీశం తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే సులువుగా లక్ష్య సాధన



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గుండాల కృష్ణ

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించటం సాధ్యమవుతుందని ఆర్‌జేసీ డిగ్రీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అన్నారు. శనివారం నగరంలోని ఎంబీ గార్డెన్స్‌లో కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నారు. అనంతరం పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీపతి, ఇన్‌చార్జ్ ఆంజనేయులు, ఎస్‌బీఐటీ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ ఏవీవీ.శివప్రసాద్, అధ్యాపకులు సునంద తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐటీలో ముగిసిన శిక్షణ

పది రోజులుగా ఎస్‌బీఐటీ కళాశాలలో నిర్వహిస్తున్న కోడింగ్ శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడగా సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్ కుమార్, శ్రీనివాసరావు, శివప్రసాద్, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

వితరణ..

తిరుమలాయపాలెం: మండలంలోని గోల్‌తండాకు చెందిన మూగ, చెవిటివారైన బానోత్ జయమ్మ, పద్మలకు తండాకు చెందిన కురవికి చెందిన రఘు శనివారం బియ్యం, సరుకులు వితరణగా అందజేశాడు. యాకన్నా, అనిల్, సురేష్, అజయ్, తదితరులు ఉన్నారు.

15 రోజుల్లో పూర్తిగా మొక్కలు నాటాలి

- కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య



నాటిన మొక్కలను పరిశీలిస్తున్న అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: డంపింగ్‌యార్డ్‌లో ఖాళీ అయిన స్థలంలో 15 రోజుల్లో మొక్కలు నాటడం పూర్తి కావాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య సిబ్బందికి సూచించారు. శనివారం డంపింగ్‌యార్డ్‌ను సందర్శించిన ఆయన ఏడు ఎకరాల ఖాళీ స్థలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్‌యార్డ్‌లో బయోమైనింగ్ ద్వారా ఖాళీ అయిన స్థలంలో మొక్కలు పెంచి, పార్క్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ రోజు డంపింగ్‌యార్డ్‌కు వచ్చే చెత్తను సెగ్రిగేషన్ చేయాలని, వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్త బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంను పర్యవేక్షించారు. ఇటీవల తొలగించిన కోనోకార్పస్ మొక్కల స్థానంలో పర్యావరణహితమైన మొక్కలను నాటాలన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో విఫలం



కూసుమంచి: మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్



రఘునాథపాలెం: మాట్లాడుతున్న శ్రీకాంత్

కూసుమంచి: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. శనివారం మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలో జరిగిన పార్టీ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కోసం దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాదయాత్ర చేశారని, నాటి పాదయాత్ర ఫలితమే నేటి సీతారామ ప్రాజెక్టు అన్నారు. అనంతరం మండల కార్యదర్శిగా తోటకూరి రాజుతోపాటు 23 మందిని కమిటీ సభ్యులుగా కమిటిని ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, డివిజన్ ఇన్‌చార్జి రమేష్, మండల ఇన్‌చార్జి బుగ్గవీటి సరళ, రమణారెడ్డి, గురుమూర్తి, భారతి, సన్మంతరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలు..

రఘునాథపాలెం: ప్రజా సమస్యల పరిష్కారానిక పోరాటాలు ఉధృతం చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ పిలుపునిచ్చారు. పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రం, మనోహర్, మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి, నాయకులు రమేష్, రహీం ఖాన్, శ్రీనివాస్, కుమార్, నరేష్, హరి, సక్కుబాయి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు పిండిప్రోలులో మహాసభ

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలులో సీపీఎం మండల మహాసభను ఆదివారం నిర్వహిస్తున్నట్టు పార్టీ మండల కార్యదర్శి శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వ్యర్థాలు కాల్చిన వారికి జరిమానా

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 53వ డివిజన్‌లో స్థలాన్ని శుభ్రం చేసి వెలువడిన వ్యర్థాలతో పాటు ప్లాస్టిక్‌ను కాల్చిన స్థల యజమానికి శనివారం జరిమానా విధించారు. ప్లాస్టిక్‌ను కాల్చడంతో వచ్చిన పొగతో ఇబ్బందులు పడిన స్థానికుల ఫిర్యాదు మేరకు అక్కడకు వెళ్లిన కేఎంసీ సిబ్బంది స్థలాన్ని పరిశీలించారు. యజమానికి రూ.1,500 జరిమానా విధించారు.

కళాశాలలో శ్రమదానం

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పంచాయతీ సిబ్బంది,ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు శనివారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ నారాయణరావు నరసింహారావు తదితరులు ఉన్నారు.

సేవలు ప్రశంసనీయం



సంజయ్‌రెడ్డిని సన్మానిస్తున్న నాగేశ్వరరావు

నేలకొండపల్లి: స్థానిక పశు వైద్యుల సేవలు ప్రశంసనీయమని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొర్లకుంట్ల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పశు సంవర్ధక శాఖలో పని చేసి బదిలీపై వెళ్లిన పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు బొడేపూడి శ్రీనివాసరావు, వైద్యాధికారులు టి.సంజయ్‌రెడ్డి, రాజులకు ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. వెన్నపూసల సీతారాములు, కురాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనతను తగ్గించేందుకు కృషి చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: విద్యార్థినిల్లో పెరిగిపోతున్న రక్తహీనతను తగ్గించేందుకు కృషి చేయాలని వైద్యురాలు యలమంచలి నాగమణి కోరారు. శనివారం ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 'విద్యార్థినిలు– ఆరోగ్య సమస్యలు' అనే అంశంపై ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఆమె మాట్లాడారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ కమిటీని ఎన్నుకున్నారు. వెంకటేశ్, రాజు, వెంకటలక్ష్మి, రాగిణి, శ్వేత, శరణ్య, శ్రీలత, పూజిత, స్వాతి, అఖిల, భార్గవి, భవాని, మనిషా, లావణ్య, శిరీష, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సరుకుల పంపిణీ



సామగ్రి అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

తిరుమలాయపాలెం: వరదలతో సర్వం కోల్పోయిన రాకాసితండా ప్రజలను ఆదుకునేందుకు బడావో బంజార ఫోజెర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు వంట పాత్రలు, బియ్యం పంపిణీ చేశారు. ట్రస్ట్ ఫౌండర్ భూక్యా లాజరస్ లాల్‌సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ ప్రేమ్‌సాగర్‌సింగ్, మేనేజర్ సోలోమెన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

నేలకొండపల్లి: ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని ప్రభుత్వ వైద్యాధికారి నిరోషా సూచించారు. మండలంలోని చెరువుమాధారం ఎస్సీ బాలుర వసతి గృహంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం సంక్షేమాధికారి ఆర్.ఓదేలు, ఏఎన్‌యం శ్రీదేవి, ఆశ కార్యకర్త ప్రభావతి, వసతిగృహం సిబ్బంది రవి, భాస్కర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే



నృత్యం చేస్తున్న చిన్నారులు

ఖమ్మంరూరల్: మండలంలోని పోలేపల్లిలోని కేంద్రీయ విద్యాలయంలో శనివారం గ్రాండ్ పేరెంట్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నృత్య, ఆటల, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ కవీంద్రరాయ్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చకచకా ఆక్రమణల తొలగింపు

- రోడ్లుపైకి వచ్చిన నిర్మాణాలకు మార్కింగ్



నేమ్ బోర్డు తొలగిస్తున్న డీఆర్‌ఎఫ్ సిబ్బంది



ర్యాంప్‌పై మార్కింగ్ చేస్తున్న అధికారులు

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీలో రోడ్లు, డ్రెయిన్లు, నాలాలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఫిర్యాదులు అందిన ప్రాంతాల్లో రోడ్ల పైకి వచ్చిన నిర్మాణాలను గుర్తించి వాటికి మార్కింగ్ చేస్తున్నారు. రెండు రోజుల్లో సంబంధిత యజమానులు వాటిని తొలగించకుంటే అధికార యంత్రాంగం తమ సిబ్బందితో తొలగించనుంది. ఈ తొలగింపు కార్యక్రమాన్ని శనివారం వేగవంతం చేశారు.

మార్కింగ్‌లు.. రోడ్డు విస్తరణలు..

నగరంలోని అనేక ప్రాంతాల్లో ఇళ్ల ముందు నిర్మించిన ర్యాంప్‌లు అంతర్గత రోడ్లపైకి రావడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉందని, వీటిని తొలగించాలని ఫిర్యాదులు అందాయి. ఇటీవల వీటిపై కలెక్టర్ సైతం కేఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులను హెచ్చరించారు. దీంతో టౌన్‌ప్లానింగ్ అధికారులు డ్రెయినేజీలు దాటి రోడ్లపైకి వచ్చిన ర్యాంప్‌లను గుర్తించి వాటికి మార్కింగ్‌లను చేస్తున్నారు. శుక్రవారం ప్రకాష్‌నగర్ ప్రాంతంలో పలు వీధుల్లో రోడ్ల పైకి వచ్చిన ర్యాంప్‌లకు అధికారులు మార్కింగ్ చేశారు. ఈ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. యజమానులే తొలగించి రోడ్డు మీద లేకుండా నిర్మించుకుంటే అభ్యంతరం లేదని, తాము తొలగించాల్సి వస్తే పూర్తిగా తొలగిస్తామని హెచ్చరించారు. ఆక్రమణలను తొలగించడంతోపాటు అవసరమైన చోట్ల రోడ్లను వెడల్పు చేసేందుకు కూడా పరిశీలన చేస్తున్నట్లు తెలిసింది. ప్రతీ రోడ్డును పరిశీలించి రోడ్డు వెంట ఆక్రమణలు జరిగితే వాటిని తొలగించడంతోపాటు ఆ రోడ్డును మరికొంత విస్తరించేలా అధికారులు సమాయత్తం అవుతున్నారు.